క్లుప్తంగా

ముస్లింలకు ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న సీఐ మన్సూరుద్దీన్

బత్తలపల్లి: క్రమశిక్షణ, ధాతృత్వం, ఆధ్యాత్మిక చింతన కలయికే రంజాన్ అని ధర్మవరం రూరల్ సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ టీవీ శ్రీహర్ష అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు సోమశేఖర్‌మూర్తి, ఖాశీం, ముతవల్లి కరీంసాబ్, వైస్ ముతవల్లి జిలాన్ సాబ్, కార్యదర్శి షేక్షావలి, జాయింట్ కార్యదర్శి బాబావలి, కమిటీ మెంబర్లు బాబ్‌జాన్, జిక్రీయా, మాబుసాబ్, ఉస్మాన్, మక్బుల్, అబ్దుల్ రజాక్, నడిమింటి షేక్షా పాల్గొన్నారు.

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలోని హమాలీ క్వాటర్స్‌లో ఉన్న మసీదులో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

5న అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

ఓడీ చెరువు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్లను ఆలయ నిర్మాణ సంకల్పకుడు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, తహసీల్దార్ శ్రీధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు నాయుడు మాట్లాడుతూ.. మండలంలోని ఎం.కొత్తపల్లిలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో మే 5వ తేదీన అయ్యప్ప స్వామి రాతి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జకీర్, వీఆర్వోలు శ్రీలత, రమణ, వీఆర్ఏలు రంగప్ప, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా అర్హులందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ముదిగుబ్బలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన బ్రోచర్లు దజేశారు. అదే విధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు కసిరెడ్డి కృష్ణారెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, చెంద్రాయుడు, శివారెడ్డి, కిరణ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.


విద్యుదాఘాతంలో ఆవు మృతి

బత్తలపల్లి: మండలంలోని గుమ్మల్లకుంట గ్రామంలో శుక్రవారం సాయంత్రం విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మల్లకుంట గ్రామంలో గత రెండు నెలలుగా విద్యుత్ లైను తెగిపడింది. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలిపినా దానికి కరెంటు రాదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన ప్రభాకరరెడ్డి తనకున్న మూడు ఆవులను మేతకు తీసుకువెళ్లాడు. అటువైపుగా వెళ్లిన ఓ ఆవుకు విద్యుత్ లైనుకు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది. దీంతో రూ.70 వేల నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు.

చీకిరేవులపల్లిలో జలజీవన్ పనులు

అమడగూరు: మండలంలోని చీకిరేవులపల్లి పంచాయతీ బలకవారిపల్లిలో జేజేఎం (జలజీవన్ మిషన్) పనులను ప్రారంభించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అనిల్ శుక్రవారం పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటింటికీ నీటిని అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా ఉన్న 5 పంచాయతీల్లో జేజేఎం పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. మిగిలిన పంచాయతీల్లో పనులను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

బోద కొట్టం దగ్ధం



తలుపుల: మండలంలోని భూపతి వారిపల్లిలో బి.చిన్నన్నకు చెందిన బోద కొట్టం శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. వివరాలు.. బి.చిన్నన్న ఇంటి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్లు గాలికి తగులుకుని చెత్తపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు కొట్టానికి వ్యాపించడంతో నిత్యావసర సరుకులు, మిద్దెపై నున్న ట్రాక్టర్ చెనిగికట్టె కాలిపోయాయి. సుమారు రూ.50 వేల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

హామీ ఇచ్చాం.. రుణాలు మాఫీ చేశాం





డ్వాక్రా మహిళలకు ఆసరా మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సమావేశానికి హాజరైన డ్వాక్రా మహిళలు

- ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని, ఎన్నికలకు ముందు స్వయం సహాయక మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే.. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్సార్ ఆసరా మూడో విడతలో మొత్తం రూ.6.47 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకుతిన్నాయన్నారు. పథకాలు అందాలంటే లంచాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అయితే నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అర్హత ఉంటే చాలు పార్టీలు, కులాలు, మతాలకు తావు లేకుండా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయని తెలిపారు. అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని వెల్లడించారు.

చంద్రబాబు మోసం చేశారు..

2014 ఎన్నికలకు ముందు పదవీ కాంక్షతో హామీలిచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయకుండా మోసం చేశారన్నారు. డ్వాక్రా సంఘాల రుణాలు, బంగారంపై తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేస్తామంటు హామీ ఇచ్చారని తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీ లేదు తొక్కా లేదంటూ మహిళలను, రైతులను నిలువునా మోసం చేశారని ధ్వజమెత్తారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా సంఘం సభ్యులు తీసుకున్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని హామీనిచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు నేటికి మూడు విడతల్లో రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందరి శ్రేయస్సు కోరే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ యోగీశ్వరీ దేవి, ఏరియా కో–ఆర్డినేటర్ రామేశ్వర్‌రెడ్డి, ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఓబిరెడ్డి, ఎంపీపీ గిరక రమాదేవి, వైస్ ఎంపీపీ పాటిల్ కృష్ణారెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

19న అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

చెన్నేకొత్తపల్లి: సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు మినీ అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 19న ఇంటర్వ్యూలు ఉంటాయని సీడీపీఓ కవితాదేవి తెలిపారు. ధర్మవరం ఆర్‌డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు హాజరుకావాలన్నారు.

రేపు గురుకుల ప్రవేశ పరీక్ష

బత్తలపల్లి: మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 16వ తేదీన ప్రవేశ పరీక్ష జరగనుంది. ఇందు కోసం బత్తలపల్లిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రానికి 243 మంది విద్యార్థులను కేటాయించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ పరీక్ష ఉంటుందన్నారు.

మట్టా మురళీ ఇక లేరు

కదిరి టౌన్: పట్టణంలోని పోలీస్ లైన్‌లో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త మట్టా మురళీ (77) ఇక లేరు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పట్టణ వ్యాపారవేత్తలు మురళీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



మాట్లాడుతున్న ఈఓఆర్డీ ఆనందయ్య

తనకల్లు: ప్రణాళికబద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు ఈఓఆర్డీ ఆనందయ్య అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సరస్వతి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తామన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై చర్చించారు. కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల పరిషత్ కార్యాలయం, సచివాలయం–2లో సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీడీఓ శకుంతల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ అంజనప్ప, పంచాయితీ కార్యదర్శి వసుంధర, నాయకులు సానే హరినాథ్‌రెడ్డి, యనమల హరినాథ్‌రెడ్డి, ఎఫ్ఏలు ఆరీఫ్ ఖాన్, బావాజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్యాయంగా పలకరిస్తూ.. ముందుకెళ్తూ

- బలిజపల్లి పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి
- పథకాలపై ఇంటింటా విశేష స్పందన



ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఇంటా విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పెడబల్లి సచివాలయం బలిజపల్లి పంచాయతీలోని సారగుండ్లపల్లి, కొత్తమిద్ది, మలకవారిపల్లి, గోవిందువారిపల్లి, శీలంవారిపల్లి, బలిజపల్లి, కమ్మలవాండ్లబురుజు గ్రామాల్లో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా తల్లీ..? అంటూ మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మండుటెండను లెక్క చేయకుండా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. గోవిందువారిపల్లి, కమ్మలవాండ్లబురుజు గ్రామంలోని పలు వీధులలో ఇప్పటికీ సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఎక్కడెక్కడ సీసీ రోడ్లు అవసరం అవుతాయో నివేదికలు సిద్ధం చేయించి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అలాగే కొన్ని వీధుల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరగా.. స్పందించిన ఎమ్మెల్యే.. అక్కడే ఉన్న విద్యుత్‌శాఖ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పంటలు సాగు చేసుకుంటున్న సాగు రైతుల భూములకు పట్టాలు మంజూరు చేయించాలని పలువురు రైతులు కోరారు. అసైన్డ్‌మెంట్ కమిటీలో అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సారగుండ్లపల్లి గ్రామానికి చెందిన వై.శ్రీనివాసులు తన ఇల్లు 2020లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిందని, ఆ ఇంటికి సంబంధించి ఇంత వరకు క్వాట్రస్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంటికి పన్ను చెల్లిస్తున్నా వేరే డోర్ నంబరుపై రశాదు ఇస్తున్నారని తెలిపాడు. స్పందించిన ఎమ్మెల్యే విషయంపై ఆరా తీశారు. బాధితుడికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే పింఛన్, గృహ నిర్మాణాలకు, ఇంటి పట్టాలకు సంబంధించిన సమ్యలపై పలువురు ఫిర్యాదు చేయగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ కేశవ రెడ్డి, ఎంపీటీసీలు టి.సరస్వతి, కొత్తరంగారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సుబహాన్, సర్పంచులు నాగమునీశ్వర నాయుడు, విష్ణుమూర్తి, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ జ్ఞానానందరెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్లు బయారెడ్డి, ఓబులరెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మైనారిటీ నాయకులు అస్లాం, కలాం, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్ప నాయుడు, స్థానిక నాయకులు శివశంకర్, శ్రీరాములు, తిరుమల నాయుడు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'



కదిరి అర్బన్: పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్



కనగానపల్లి: పథకాలపై అభిప్రాయం సేకరిస్తున్న ప్రజాప్రతినిధులు

కదిరి అర్బన్: మండల పరిధిలోని గంగన్నగారిపల్లిలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తల వెంకటరమణ, పట్టణాధ్యక్షుడు బాహుద్దీన్, లీగల్ సెల్ రాష్ట్రనాయకులు లింగాల లోకేశ్వరెడ్డి,నాయకులు బత్తల ఆదినారాయణ పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని విజయలక్ష్మి కాలనీలో వైఎస్సార్‌సీపీ రాష్ట సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, దశరథ నాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి, రామాంజనేయులు, శ్రీధర్ రెడ్డి, హనుమంత్‌రెడ్డి, లక్ష్మీపతి యాదవ్, నజీర్, రాంకిశోర్ రెడ్డి, కుల్లాయప్ప, చిన్న రెడ్డెప్ప, బాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రశాంతి నిలయం: శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని పదో వార్డులో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కవితారెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయం సేకరించి పుస్తకంలో నమోదు చేశారు.

కనగానపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతిప్రసాద్ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాగముని, సుధీర్‌రెడ్డి, ప్రభాకర్, భాస్కర్, రమణారెడ్డి, అంకె రామక్రిష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలోని నరసింగరాయనిపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి ఉపసర్పంచ్ మారుతీ ప్రసాద్, నాయకులు సన్నరాయుడు, కోడప్ప, యల్లప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.

98 డీఎస్సీ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు



నూతన ఉపాధ్యాయులకు గులాబీ పుష్పాలతో స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు

ఎన్పీకుంట: 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని మండల వైస్సార్‌టీఎఫ్ నాయకులు గంగాధర్‌రెడ్డి, ఆంజినేయులు నాయక్, వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలకు 15 మంది 1998 డీఎస్సీ అభ్యర్థులు ఎస్జీటీలుగా నియమితులయ్యారు. వీరికి స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు గులాబీ పూలతో ఘనంగా స్వాగతం పలికారు. సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ కల్పలతారెడ్డికి నూతన ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌నాయక్, వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు రెడ్డప్ప, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళి



ధర్మవరం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, పార్టీ నాయకులు



కదిరి టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



పుట్టపర్తిలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

సాక్షి బృందం: ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత, పేదల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ ఎస్సీ, ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషి చేశారన్నారు. కదిరి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. అలాగే పుట్టపర్తిలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ధర్మవరం అర్బన్: స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గతంలో ముంబై ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన 64 మంది అగ్నిమాపక సిబ్బందికి అగ్నిమాపకశాఖ అధికారి రాజు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వారి గుర్తుగా ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శివరామిరెడ్డి, ముస్తఫ, హరినాథ్‌రెడ్డి, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

కదిరి టౌన్: పట్టణంలోని అడపాలవిధిలో ఉన్న ఫైర్ స్టేషన్‌లో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్, చిన్న పిల్లల వైద్యుడు మదన్ కుమార్, విద్యుత్ ఏడీఏ షాజహాన్ పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘన స్వాగతం




మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సన్మానించిన ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ సూర్యప్రకాష్ బాబు

కదిరి అర్బన్: అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తున్న రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మండల పరిధిలోని కొలేపల్లి వద్ద వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ కలిశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి సూచించినట్లు బత్తల హరిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బాహుద్దీన్, సీనియర్ నాయకుడు బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వరెడ్డి, బత్తల ఆదినారాయణ పాల్గొన్నారు.

తాడిమర్రి/బత్తలపల్లి: బత్తలపల్లి సమీపంలోని టోల్‌గేట్ వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్ రెడ్డి, తాడిమర్రి, బత్తలపల్లి మండలాల పార్టీ మండల కన్వీనర్లు ఆర్వేటి రామాంజినేయులు, బగ్గిరి బయపరెడ్డి, రామాపురం సర్పంచ్ రామాపురం కుంటాల పుల్లయ్య, అశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, పుల్లయ్య, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం



ఎమ్మెల్యే ఇచ్చిన విరాళాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కనగానపల్లి: బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ. 2 లక్షల విరాళం అందజేశారు. కనగానపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. దళిత సంఘం నాయకులు వినతి మేరకు ఎమ్మెల్యే తన సాయంగా రూ.2 లక్షలు ఇచ్చినట్లు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ మొత్తాన్ని కనగానపల్లిలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కన్వీనర్ అమరనాథరెడ్డి, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతీప్రసాద్, గంగుల సుధీర్‌రెడ్డి ఈ మొత్తాన్ని దళిత సంఘం నాయకులకు అందజేశారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కొత్తచెరువు: మండలంలోని కొడపగానిపల్లిలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అలాగే నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

మేనేజర్ సేవలు అమూల్యం

తలుపుల: స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీకాంత్ నెల్లూరుకు బదిలీ అయ్యారు. శుక్రవారం బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌బాబు, శివకుమార్ అధ్యక్షతన మేనేజర్‌ను సన్మానించారు. రైతులు, ఖాతాదారులు, మహిళా సంఘాలకు నిత్యం ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, రిటైర్డ్ హెచ్ఎం ఓబులరెడ్డి, ఎంపీపీ రఫీనాయక్, మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, రాజారెడ్డి, పయాజ్ అహమ్మద్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.